ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 12.08.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నీట్ వ్యవహారంపై విద్యార్థుల నిరసనల సందర్భంగా జరిగినట్లు చెబుతున్న పోలీసుల చర్యతో సహా పలు అంశాలపై విపక్షాల గందరగోళం తో లోక్‌సభ రేపటికి వాయిదా పడింది.

2. ప్రభుత్వ రంగ పెట్టుబడులు - ప్రైవేట్ పెట్టుబడులకు ఉత్ప్రేరకంగా పనిచేయాలి తప్ప , వాటికి ప్రత్యామ్నాయంగా మారకూడదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

3. రీల్స్, సోషల్ మీడియా యుగంలో యువత ప్రముఖుల ఆత్మకథలను చదివి ప్రేరణ పొందాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు.

4. నైజీరియాలోని లాగోస్‌లో జరుగుతున్న కామన్వెల్త్ ఛాంపియన్ షిప్ మూడో రోజున భారత ఫెన్సింగ్ జట్టు అద్భుత ప్రదర్శన చేసి 3 స్వర్ణాలు, 1 రజతం, 1 కాంస్య పతకాన్ని సాధించింది.

## EVE LS-ADJOURN

నీట్ వ్యవహారంపై విద్యార్థుల నిరసనల సందర్భంగా జరిగినట్లు చెబుతున్న పోలీసుల చర్యతో సహా పలు అంశాలపై విపక్షాల గందరగోళంతో లోక్‌సభ రేపటికి వాయిదా పడింది. మధ్యాహ్నం 3 గంటలకు లోక్‌సభ ప్రారంభం కాగానే , విపక్షాల నిరసనల మధ్యే ప్రిసైడింగ్ ఆఫీసర్ జగదాంబికా పాల్ 'మైన్స్ అండ్ మినరల్స్ సవరణ బిల్లు , 2026'ను పరిశీలన, ఆమోదం కోసం

చేపట్టారు. ఎలాంటి చర్చ లేకుండానే ఈ బిల్లు ఆమోదం పొందింది. ఆ తర్వాత , సభ సజావుగా సాగేందుకు సహకరించాలని విపక్ష సభ్యుల కు స్పీకర్ విజ్ఞప్తి చేశారు. నీట్ పరీక్షపై విద్యార్థుల నిరసనలపై చర్చ జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారని , దీనిపై సభ చర్చను చేపట్టవచ్చని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు.

బైట్ ... కిరణ్ రిజీజు

అంతకుముందు ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైనప్పుడు , స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాల సమయాన్ని చేపట్టేందుకు ప్రయత్నించారు. కానీ విపక్ష సభ్యులు విద్యార్థుల నిరసనలపై పోలీసుల చర్య , అయోధ్య రామ్ మందిర్ విరాళాలలో అక్రమాలు జరిగాయనే ఆరోపణల అంశాన్ని లేవనెత్తారు. దేశం నేడు అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటోందని బిర్లా అన్నారు.

బైట్ - ఓం బిర్లా

NSD

**JAIPUR-SITHARAMAN-BRICS**

ప్రభుత్వ రంగ పెట్టుబడులు - ప్రైవేట్ పెట్టుబడులకు ఉత్ప్రేరకంగా పనిచేయాలి తప్ప , వాటికి ప్రత్యామ్నాయంగా మారకూడదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. బ్రిక్స్ సభ్య దేశాలలో ప్రైవేట్ మూలధనాన్ని సమీకరించడంలో న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ పాత్రపై జైపూర్‌లో జరిగిన సదస్సులో సీతారామన్ మాట్లాడుతూ ... బ్రిక్స్ ఆర్థిక వ్యవస్థలు ప్రపంచ వృద్ధికి ప్రధాన యంత్రాలలో ఒకటిగా ఉన్నాయని , అయితే ప్రైవేట్ మూలధనాన్ని ఆకర్షించడంలో కూడా సవాళ్లను ఎదుర్కొంటున్నాయని అన్నారు. మూలధనం అందుబాటులో ఉండేలా చూడటంతో పాటు , పెట్టుబడిదారులలో నమ్మకాన్ని పెంపొందించడం , స్థిరత్వాన్ని కాపాడుకోవడం, అంచనా వేయదగిన , సుదీర్ఘకాల విధాన చట్రాన్ని అందించడం అంతే ముఖ్యమని ఆమె అన్నారు.

NSD

**GOYAL OPPOSITION**

పార్లమెంట్‌లో చర్చలపై విపక్షాలు తమ వైఖరిని పదే పదే మార్చుకుంటున్నాయని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ఆరోపించారు. పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడిన ఆయన, విపక్షాలు మొదట చర్చను డిమాండ్ చేశాయని , అయితే ప్రభుత్వం దానికి అంగీకరించిన తర్వాత తమ వైఖరిని మార్చుకున్నాయని ఆరోపించారు. వర్షాకాలం పార్లమెంట్ సమావేశాల ప్రారంభం నుంచీ ప్రభుత్వం విపక్షాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని తెలిపారు. ప్రభుత్వం చట్టంలో మార్పులు చేసిందని, చర్చల్లో పాల్గొనాలని విపక్షాలకు పదే పదే విజ్ఞప్తి చేసిందని ఆయన చెప్పారు. సభ కార్యకలాపాలను అడ్డుకోవడానికి లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బాధ్యుడని ఆయన ఆరోపించారు.

NSD

**DAY PM-BOOK RELEASE**

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథ పుస్తకాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలో ఆవిష్కరించారు. రీల్స్ , సోషల్ మీడియా యుగంలో యువత ప్రముఖుల ఆత్మకథలను చదివి ప్రేరణ పొందాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ పుస్తకం కోవింద్ బాల్యం నుంచి భారత 14వ రాష్ట్రపతిగా ఆయన సాగించిన ప్రయాణం , అనుభవాలు, సవాళ్లను వివరిస్తుంది. గాంధీజీ , అంబేడ్కర్, జ్యోతిబా ఫూలే వంటి మహనీయులు కన్న నవభారత కలలను నిజం చేయడంలో రామ్‌నాథ్ కోవింద్ వంటి నేతలు కీలక పాత్ర పోషించారని మోదీ ప్రశంసించారు.

**బైట్ ... నరేంద్రమోదీ, ప్రధానమంత్రి**

ఈ సందర్భంగా రామ్‌నాథ్ కోవింద్ మాట్లాడుతూ ... రాజకీయం అనేది కేవలం అధికారాన్ని సాధించే మార్గం మాత్రమే కాదని, అది దేశానికి సేవ చేసే ఒక సాధనమని అన్నారు.

NSD

**RAILWAY-KAVACH VERSION 4.0**

ఈశాన్య రైల్వేలోని ఇజ్జత్‌నగర్ డివిజన్‌కు చెందిన 660 కిలో మీటర్ల మేర 295 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో కవచ్ వెర్షన్ 4.0 ఏర్పాటుకు భారత రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. ఈ వెర్షన్ కింద గుర్తించిన రైల్వే సెక్షన్లలో భద్రతా మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తుంది. రైళ్లు గరిష్ట అనుమతించదగిన వేగంతో సురక్షితంగా ప్రయాణించేలా చేస్తుంది, కార్యాచరణ విశ్వసనీయతను మెరుగుపరుస్తుంది. దట్టమైన పొగమంచు వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా సురక్షితమైన రైలు కార్యకలాపాలకు మద్దతు ఇస్తుంది.

NSD

## COMMONWEALTH FENCING

నైజీరియాలోని లాగోస్‌లో జరుగుతున్న కామన్వెల్త్ ఛాంపియన్ షిప్ మూడో రోజున భారత ఫెన్సింగ్ జట్టు అద్భుత ప్రదర్శన చేసి 3 స్వర్ణాలు, 1 రజతం, 1 కాంస్య పతకాన్ని సాధించింది. దీంతో భారత్ మొత్తం పతకాల సంఖ్య 29కి చేరింది. వీటిలో 8 స్వర్ణాలు, 7 రజతాలు, 14 కాంస్యాలు ఉన్నాయి. మహిళల 'ఫాయిల్' విభాగంలో కనగలక్ష్మి స్వర్ణం, జోయిస్ అషిత రజతం సాధించి అగ్రస్థానాల్లో నిలిచారు. పురుషుల 'ఈపీ' విభాగంలో రాజేంద్రన్ శాంతిమోల్ షెర్లిన్ దేశానికి రెండో స్వర్ణ పతకాన్ని అందించారు. పురుషుల 'సాబ్రే' విభాగంలో సింగ్ కరణ్ సింగ్ మూడో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకోగా, ఇదే విభాగంలో కుమారేశన్ పద్మ గిషో నిధి కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు.

NSD

## LS FLOODS

జూలై 18 నుండి 20 వరకు ఎగువ అస్సాంలోని జిల్లాల్లో కురిసిన భారీ నుండి అతి భారీ వర్షాల సమయంలోనూ, అంతకుముందు కూడా ఆయా జిల్లాలకు భారత వాతావరణ శాఖ ముందస్తు జిల్లా స్థాయి వర్షపాత అంచనాలను, హెచ్చరికలను జారీ చేసిందని ప్రభుత్వం తెలిపింది. ఈ జిల్లాల్లో జోర్హాట్, గోలాఘాట్, శివసాగర్, చరాయిదేవ్ ఉన్నాయి. లోక్‌సభలో ఒక లిఖితపూర్వక సమాధానంలో భూ విజ్ఞాన శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ ... అస్సాం రాష్ట్రం కోసం వాతావరణ శాఖ జారీ చేసిన అంచనాలు 7 రోజుల ముందస్తు సమయంతో భారీ, అతి

భారీ వర్షపాత సంఘటనలను ఖచ్చితంగా నమోదు చేశాయని , తర్వాతి ఏడు రోజులకు చెల్లుబాటు అయ్యే రోజువారీ హెచ్చరికలు కూడా జారీ చేశాయని చెప్పారు.

NSD

**DAY IMD WEATHER**

రాజస్థాన్, గ్యాంగ్‌టెక్ పశ్చిమ బెంగాల్, మధ్య మహారాష్ట్ర, ఒడిశాలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రేపటి వరకు అండమాన్ , నికోబార్ దీవులు, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో ఉరుములు , మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. రేపు ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, మధ్యప్రదేశ్, తెలంగాణలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

NSD

**SANJIO::LAXMI EPP 12.08.2026**
**EVE LS-ADJOURN**

The Lok Sabha has been adjourned for the day following opposition uproar over several issues, including alleged police action during students' protests over the NEET issue. When the Lok Sabha assembled at 3:00 PM, Presiding Officer Jagdambika Pal took up the Mines and Minerals (Development and Regulation) Amendment Bill, 2026 for consideration and passing amidst opposition uproar. The Bill was passed without discussion. After that, the Chair urged the opposition members to allow the House to function. Parliamentary Affairs Minister Kiren Rijiju said that Union Home Minister Amit Shah has also written a letter to Speaker Om Birla that the Government is ready for a discussion on the students' protest on the NEET examination and the House may take up discussion. Mr Rijiju once again requested the protesting members, including Congress and Samajwadi Party to go back to their seats and allow the House to start discussion on this matter now as the government is ready for it. He said, the opposition was demanding the statement of Home Minister from day one but when the

government is ready, the opposition is shying away from it. The Presiding Officer also requested the protesting members to allow the House to take up discussion. But the protesting members did not pay heed to his appeal. Amidst din, he adjourned the House for the day to meet again at 11 AM tomorrow.

Earlier, when the Lok Sabha assembled at 2 PM after the first adjournment, the Ministers laid the papers related to their concerned Ministries. Amidst opposition uproar, the House also gave tits approval to refer the Foreign Contribution (Regulation) Amendment Bill, 2026, to the Joint Parliamentary Committee for further scrutiny. K C Venugopal of Congress and Samajwadi party opposed the bill and demanded to the government to withdraw it, alleging that it has been brought to target minorities and NGOs. Parliamentary Affairs Minister Kiren Rijiju rejected the opposition's allegation saying that if they have some apprehension about certain provisions of the Bill, they will have adequate opportunity in the JPC for deliberation. Mr Rijiju clarified that not a single provision of the proposed legislation is against the minority. He said, this bill is for wellbeing of the security of every community of India.

**(BYTE-KIREN RIJIJU)**

The opposition members continued with their sloganeering forcing the Chair to adjourn the House till 3:00 PM.

Earlier when the Lok Sabha assembled at 11 AM, Speaker Om Birla tried to take up the Question Hour, but the opposition members raised the issue of alleged police action during students' protests and alleged anomalies in Ayodhya Ram Mandir donations. Mr Birla said today the country is celebrating International Youth Day. He said, the youth of the country have made a distinct mark in several fields, including education, science, space, science and technology, and entrepreneurship. The Speaker said that India is earning recognition across the world due to the capabilities of the country's youth. He added that the youth of the country also want discussions on issues concerning them.

**(Byte - Om Birla)**

The Speaker appealed to all the opposition members to allow the House to function. He said that there may be differences over policies and opinion, but the people of the country want to see Parliament functioning. Mr Birla said that the government has also agreed to the demand of the opposition and Union Home Minister Amit Shah is ready to make his statement. He said, both the treasury benches and the opposition should

work towards building consensus and engage in dialogue. The Speaker urged the opposition members not to undermine the dignity of Parliament and allow the House to take up Question Hour, but the opposition was on their feet pressing their demand. However, due to continuous uproar by the opposition members, the Speaker adjourned the House till 2:00 PM. <><><>**DIPENDRA/ANAND/ANUPAM/MAIL/1632 HRS**

**NEELAM DP-I 12.08.2026**
**DAY PM-BOOK RELEASE**

**Prime Minister Narendra Modi has urged youth to read the autobiography of anyone they admire and avoid shortcuts in life in the age of Reels and social media influencers**. **He also stressed on the continuous need for dedicated youth to carry the mission of Viksit Bharat forward. Mr Modi called for a generation that remains undeterred by obstacles and maintains the courage to forge paths toward national self-reliance.** The Prime Minister said this while releasing the autobiography of former President Ram Nath Kovind, titled 'Triumph of the Indian Republic: My Life, My Struggles' in New Delhi. The autobiography offers a deeply personal account of Mr Kovind's remarkable life journey, tracing his experiences, struggles and achievements from his early years to his distinguished public life and eventual service as the 14th President of India. The book provides insights into the values, experiences and circumstances that shaped his journey and public service.

Speaking on the occasion, Mr Modi said that Ram Nath Kovind's guidance as the President has been a great source of strength for him. He said that Mr Kovind's autobiography will not only provide insights into his life, personality, and contributions but also serve as a legacy for Indian democracy and society. Prime Minister Modi said that even after retiring from the country's highest constitutional office, Ram Nath Kovind has remained actively engaged and continues to work on important issues such as One Nation, One Election.

**(Byte - Narendra Modi)**

Prime Minister Modi urged the younger generation to learn about Ram Nath Kovind's life journey in his own words and read about his writings and experiences. He said, great personalities such as Mahatma Gandhi, Babasaheb Ambedkar, Jyotiba Phule and Savitribai Phule dreamed of rebuilding India, an India where even the poorest and most deprived would have the opportunity to reach the highest positions. Mr Modi said that

personalities like Ram Nath Kovind, through their hard work and capabilities, have not only transformed their own lives but have also played a significant role in turning those centuries-old dreams and visions into reality.

**(Byte - Narendra Modi)**

On the occasion, Ram Nath Kovind said that politics is not merely a means of acquiring power, but an instrument of serving the nation. He said, education opens the doors to countless possibilities and provides new directions and innumerable opportunities in life. Mr Kovind said that today, under the Pradhan Mantri Awas Yojana, crores of people have been provided with a roof over their heads.

**(Byte - Ram Nath Kovind)**

**<><>DIPENDRA/BHANU/AMAN 1327 HRS**

**SANJIO EPP 12.8.26**

**LS FLOODS**

Government today said India Meteorological Department, IMD issued advance district-level rainfall forecasts and colour-coded impact-based warnings for all districts of Upper Assam prior to and during the heavy to very heavy rainfall activity from 18th to 20th July. These districts include Jorhat, Golaghat, Sivasagar, and Charaideo. In a written reply in Lok Sabha, Minister of Earth Sciences Dr Jitendra Singh said the forecasts issued by IMD for the State captured the occurrence of the heavy and very heavy rainfall events with a lead time of seven days, accompanied by daily colour-coded warnings valid for the subsequent seven days. Standard rainfall classifications per IMD guidelines were followed, categorizing rainfall intensity levels across light, moderate, heavy, and very heavy precipitation. The Minister said IMD regularly assesses the performance, accuracy, and lead time of its extreme heavy rainfall forecasts and warnings across all regions of Assam.

<><><>**SUPARNA/1657 HRS**

**SANJIO EP-I 12.08.2026**

**RAILWAY-KAVACH VERSION 4.0**

Indian railways has approved the provision of Kavach Version 4.0 on six hundred sixty route Kilometer of the Izzatnagar Division of North Eastern Railway at an estimated cost of 2 hundred 95 crore rupees. The Ministry of Railways informed that Kavach Version 4.0 has been approved under the umbrella work Provision of Kavach with communication backbone of Long-Term Evolution on balance sections of Indian Railways. It added that the approved work covers the balance sections of the Izzatnagar Division of

North Eastern Railway. The provision of Kavach Version 4.0 will further strengthen the safety infrastructure on the identified railway sections.

Kavach is India's indigenously developed Automatic Train Protection system designed to prevent Signal Passed at Danger incidents and train collisions through continuous monitoring of train movements. The system automatically applies brakes whenever required, enables trains to safely operate at maximum permissible speeds, improves operational reliability and supports safe train operations even during adverse weather conditions such as dense fog. <><><>

**NITIKA/PRIYA/1658 HRS**

**SANJIO::LAXMI EP-I 12.08.2026**

**JAIPUR-SITHARAMAN-BRICS**

Union Finance Minister Nirmala Sitharaman has said that public capital should act as a catalyst for private investment, rather than a substitute for it. Addressing a seminar in Jaipur on the role of the New Development Bank in mobilising private capital in BRICS member countries, Mrs. Sitharaman said BRICS economies are among the major engines of global growth, but they also face challenges in attracting private capital.

She said that besides ensuring the availability of capital, it is equally important to build investor confidence, maintain stability and provide a predictable, long-term policy framework.

The Finance Minister highlighted the role of multilateral development banks in reducing investment risks, making projects more financially viable and strengthening investor confidence, thereby helping mobilise private capital on a larger scale.

Referring to India's experience, Mrs. Sitharaman said the Central Government has strengthened the country's infrastructure through sustained public capital expenditure and structural reforms.

New Development Bank President Dilma Rousseff also addressed the seminar. Earlier, Economic Affairs Secretary Anuradha Thakur said that increasing private capital participation is an important need in the current economic environment.

The seminar is being held as part of the BRICS Finance Ministers and Central Bank Governors' meeting in Jaipur under India's BRICS Chairship 2026, with the objective of strengthening cooperation on global economic and financial issues.

**<>Dr Jitendra Dwivedi/Jaipur/MAIL/1749**

**SANJIO::LAXMI EPP 12.08.2026**
**GOYAL OPPOSITION**

Union Minister Piyush Goyal has accused the Opposition of repeatedly changing its stand on discussions in Parliament. Talking to reporters at Parliament premises he alleged that the Opposition initially demanded a discussion, but changed its stand after the government agreed to it. Mr. Goyal said the government has been in continuous dialogue with the Opposition since the beginning of the Monsoon Session. He said the government had also made changes in the law and repeatedly appealed to the Opposition to participate in discussions. He alleged that Leader of Opposition in the Lok Sabha Rahul Gandhi is responsible for disrupting the proceedings.

**BYTE-PIYUSH GOYAL**

**<>AKSHIT/MAIL/1802**

**NEELAM DP-1 12.08.2026**
**DAY IMD WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange color warning over heavy to very heavy rainfall at isolated places over Rajasthan, Gangetic West Bengal, Madhya Maharashtra and Odisha today. The Met Department predicted heavy rainfall along with thunderstorms and lightning over Andaman & Nicobar Islands, Arunachal Pradesh, Assam, Meghalaya, Chhattisgarh, and Rajasthan till tomorrow. Similar conditions are expected to prevail over Jammu, Kashmir, Ladakh, Gilgit, Baltistan, Muzaffarabad, Madhya Pradesh, Nagaland, Manipur, Mizoram and Tripura, Uttarakhand. Thunderstorms and lightning are also expected to prevail over Andhra Pradesh, North Interior Karnataka, Tamil Nadu Puducherry, Karaikal Coastal Karnataka, Madhya Pradesh, South Interior Karnataka and Telangana tomorrow. According to IMD, heavy rainfall is expected over East Uttar Pradesh, Himachal Pradesh, Jharkhand, Konkan, Goa, Madhya Maharashtra, West Bengal and Sikkim tomorrow.

**<><>BHANU/1312 HRS**

**SANJIO EP-II 12.8.26**

**COMMONWEALTH FENCING**

The Indian fencing team collected three gold, one silver, and one bronze medal across various senior individual events on the third day of the Commonwealth Championship at Lagos in Nigeria today.

Team India's stellar day three performance brought the nation's overall combined medal count to an extraordinary 29 medals, comprising 8 Gold, 7 Silver, and 14 Bronze.

India established immediate dominance in the Senior Women's Foil category, securing a gold-silver victory. Kanaglakshmi captured the gold medal following a precise and controlled campaign, while teammate Joys Ashitha took silver to claim the top two spots on the podium ahead of England's Georgia Green and Emily Goodchild, who won Bronze.

The success continued in the Senior Men's Epee discipline, where Rajendran Shanthimol Sherjin put on a commanding display to secure country's second gold medal of the day. Sherjin outpointed South Africa's Kruger Pieter, who finished with silver, while Wales' Burkhardt Marc and South Africa's Losevsky Sergey shared the bronze medals.

In the Senior Men's Sabre event, Singh Karan Singh clinched India's third gold medal of the day with an outstanding final fight against Australia's Shim Yoongi, who took silver.

Teammate Kumaresan Padma Gisho Nidhi added to the medal haul by winning bronze alongside Nigeria's Akinyosoye Oluwafolayemi. <><><>

**SWATI/PTI/1644**